విషపూరిత ప్రచారం సరికాదు..

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, అక్టోబర్ 2 : సోషల్ మీడియాలో కావాలనే కొంతమంది విషపూరిత వ్యా ఖ్యలు, అబద్ధపు ప్రచారాలు చేయడం దురదృష్టకరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ , దేవాధాయ శాఖ మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు ప్రచారాలు సమాజానికి మంచివి కావని ఆయన తెలిపారు. బుధవారం 'నమస్తే తెలంగాణ'తో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం నుంచి ఆడబిడ్డలను నిండు మనస్సుతో గౌరవించే పార్టీ తమదని తెలిపారు. రాజకీయ కక్ష సాధింపుతో బీఆర్ఎస్‌పై బురద జల్లే ప్రయత్నాలు చేస్తే సహించబోమని తెలిపారు.

మైనంపల్లి బాష ఆయన విజ్ఞతకే..

డాక్టర్ యాదవరెడ్డి, ఎమ్మెల్సీ

గజ్వేల్, అక్టోబర్ 2 : గజ్వేల్ ఆర్ అండ్‌ఆర్ కాలనీ పర్యటనలో మైనంపల్లి హన్మంతరావు మాజీమంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులపై మాట్లాడిన బాషాను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాంటూ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన కార్యాలయం లో స్థానిక విలేకరలతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా దళితబంధు పథకం ద్వారా మండల పరిధిలోని కొల్గూర్‌లో పూర్తిస్థాయిలో పథకాన్ని అమలు చేశామన్నారు. ముంపు గ్రామాల్లో ఏదో అన్యాయం జరిగిందని మాట్లాడడం విడ్డూరంగా ఉందని, ముంపు గ్రామాల ప్రజలకు పరిహారం అందజేసి ప్రాజెక్టులను నిర్మించారన్నారు.

రామలింగారెడ్డికి ఘన నివాళి

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దుబ్బాక, అక్టోబర్ 2 : ఉద్యమనేత సోలిపేట రామలింగారెడ్డి ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఉన్నాడని, ఆయన ఆశయ సాధనకు బీఆర్ఎస్ శ్రేణులు కృషి చేయాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రొట్టే రాజమౌళి అన్నారు. బుధవారం దుబ్బాక డబుల్ బెడ్‌రూం కాలనీలో దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి 63వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రామలింగారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. నాయకులు ఎల్లారెడ్డి, స్వామి, ర్యాకం శ్రీరాములు, కృష్ణ, నరేశ్, వినోద్ పాల్గొన్నారు.

హరీశ్‌రావు, కేటీఆర్‌లను విమర్శిస్తే సహించం..

సమావేశంలో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట అక్టోబర్ 2 : మైనంపల్లి గూండాగిరి దాదాగిరికి భయపడేది లేదని హరీశ్‌రావు,కేటీఆర్‌లను విమర్శిస్తే సహించేది లేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి హెచ్చరించారు.మంగళవారం మల్లన్న సాగర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఖండించారు. మల్లన్న సాగర్ బాధితుల గురించి మైనంపల్లి మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉందన్నారు. మండల మాజీ అధ్యక్షుడు చిలువేరి మాల్లారెడ్డి, మాజీ ఎంటీసీలు వేల్పుల స్వామి, కొమ్ము శరత్, మం డల యూత్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, నాయకులు సుభాష్‌గౌడ్, బైరాగౌడ్, ఎల్లం, అనిల్, మహేశ్, భాస్కర్‌గౌడ్, బండారు స్వా మిగౌడ్, పిట్ల వెంకటేశ్, కనకరాజు,గణేశ్, బాలేశ్ తదితరులు పాల్గొన్నారు.

లార్డ్ సంస్థకు ఉత్తమ స్వచ్ఛంద సంస్థ అవార్డు

సిద్దిపేట,అక్టోబర్ 2 : అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న సంస్థలు వ్యక్తులకు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పురస్కారాలు అందజేసింది. అందులో భాగంగా సిద్దిపేట పట్టణాకి చెందిన లార్డ్ స్వచ్ఛంద సంస్థకు ప్రభుత్వం ఉత్తమ ఆవార్డును అందించినట్లు సంస్థ నిర్వాహకుడు డాక్టర్ నారగోని నరేశ్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆవార్డును ఆందుకున్నారు.

మైనంపల్లికి తగిన గుణపాఠం చెబుతాం..

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట,అక్టోబర్ 2: మైనంపల్లి నీ గూండాగిరి సిద్దిపేటలో ప్రదర్శిస్తే తగిన గుణపాఠం చెబుతామని సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మూసీనది పరీవాహక ప్రాంతాన్ని సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామా ఆడుతుందన్నారు. మైనంపల్లికి దమ్ముంటే సిద్దిపేటకు నిధులు తీసుకువస్తే స్వాగతిస్తామన్నారు. అనంతరం సీపీ కార్యాలయంలో మైనంపల్లిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. నాయకులు ఆరవింద్‌రెడ్డి, భూపేశ్, సాయన్నగారి సుందర్, నందిని శ్రీనివాస్, సయ్యద్, నవీన్, పయ్యవుల శ్యాం, పెరిక నాగరాజు, కొర్తివాడ లక్ష్మణ్, గుజ్జరాజు తదితరులు పాల్గొన్నారు.

జీరో ఎల్ ఆర్ఎస్‌ను అమలు చేయాలి

సిద్దిపేట, అక్టోబర్ 2 : జీరో ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను ప్రభుత్వం అమలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాటం చేస్తున్నదని బీఆర్ఎస్ నాయకుడు పాల సాయిరాం అన్నారు. బుధవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిద్దిపేట మున్సిపాలిటీలో 30వేలు, సుడా పరిధిలో 24వేల దరఖాస్తులు వచ్చాయన్నా రు. వీరందరికి జీరో ఎల్ఆర్ఎస్ వర్తింప జేయాలన్నారు.

భారీగా రేషన్ బియ్యం పట్టివేత

బెజ్జంకి, అక్టోబర్ 2 : మండలంలోని తోటపల్లి శివారులో హర్షవర్ధన్‌రావుకు చెందిన ఫౌల్ట్రీ ఫాం వద్ద అక్రమంగా నిల్వ చేసిన 150 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఏసీపీ మధు ఆధ్వర్యంలో పట్టుకున్నట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని పలు మండలాల్లో రేషన్ బియ్యాన్ని లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసి తోటపల్లి శివారులో నిల్వ చేస్తున్నారు. దాడి చేసి యాదాద్రి భువనగిరి జిల్లాలోని బొమ్మలరామారం గ్రామానికి చెందిన 9 మందికి చెందిన టాటా ఏస్ వాహనాలు, డీసీఎంను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

గజ్వేల్, అక్టోబర్ 2 : పర్యావరణాన్ని పరిరక్షించడంలో అందరూ బాధ్యతగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని అటవీ రేంజ్ అధికారి వినయ్ నాయక్ అన్నారు. బుధవారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్‌ను అటవీ ప్రాంతంలో వేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ ప్రాంతంలోని అటవీప్రాంతం ఎంతో పచ్చదనంతో నిండుకొని ఉందని, లక్షలాది మొక్కలు నాటడంతో నేడు అటవీప్రాంతాల్లోని మొక్కలు ఎంతో ఏపుగా పెరిగాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అడవుల్లో లక్ష్యానికి మించి మొక్కలను పెట్టడంతో నేడు ఎంతో ఆహ్లాదభరితంగా అడవులు కనిపిస్తున్నాయన్నారు. డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి, ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వాసవీక్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణరావుపేట : గుర్రాలగొందిలో..

: సిద్దిపేట టౌన్ : ప్రభుత్వ దవాఖానలో బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధులు

సిద్దిపేట కమాన్ : ఎర్రచెరువులో బతుకమ్మలు వేయడానికి వెళ్తున్న మహిళలు

సిద్దిపేటలో బతుకమ్మతో చిన్నారి

చేర్యాల : కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రంలో బతుకమ్మ అడుతున్న మహిళలు

మద్దూరులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కొమురవెల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

హుస్నాబాద్‌లోని ఎల్ఐసీ కాలనీలో..

హుస్నాబాద్ : మహిళలతో కలిసి బతుకమ్మలతో వస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

పూలజాతర

వైభవంగా ఎంగిలి పూల బతుకమ్మ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలను బుధవారం సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని ఆరాధించే పూల పండుగను సంబురంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించే బతుకమ్మ సంబురాల్లో తొలిరోజు ఎంగిలిపువ్వు బతుకమ్మను ఊరూవాడ వైభవంగా జరుపుకొన్నారు. ఆడబిడ్డలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి కూడళ్లలో ఆడిపాడారు. అనంతరం సమీప చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి వాయినం ఇచ్చిపుచ్చుకున్నారు.

-సిద్దిపేట జిల్లా నెట్ వర్క్, అక్టోబర్ 2

హుస్నాబాద్‌లో బతుకమ్మను పట్టుకొని మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి పొన్నం

సిద్దిపేట పట్టణంలో బతుకమ్మలతో మహిళలు, బతుకమ్మలను కొమటి చెరువులో నిమజ్జనం చేస్తున్న మహిళలు

స్వచ్ఛ భారత్ దివస్‌లో పాల్గొన్న సిద్దిపేట కమిషనర్

సిద్దిపేట, అక్టోబర్ 2 : స్వచ్ఛ భారత్ మిషన్ పదేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గొనే స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమానికి సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్‌కు ఆహ్వానం అందగా కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 143 మున్సిపాలిటీలు ఉండగా అందులో స్వచ్ఛతా హీ సేవా 2024లో భాగంగా ప్రతిరోజు కార్యక్రమాలను సరిగా నిర్వహించినందుకు గానూ గ్రేటర్ వరంగల్‌నగర పాలక సంస్థకి, సిద్దిపేట పురపాలక సంఘం, 3 పురపాలక సంఘాలకు ఈ ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్, ఎస్‌హెచ్‌జీ (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యురాలు) ఒకరు, పబ్లిక్ హెల్త్ వర్కర్ ఒకరిని హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఆహ్వానం మేరకు కమిషనర్ అశ్రిత్ కుమార్ ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో జరిగే స్వచ్ఛ భారత్ దివస్ 2024 కార్యక్రమానికి హాజరయ్యారు.. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను విజయవంతం చేసిన పాలక వర్గానికి, మున్సిపల్ సిబ్బందికి, అన్ని కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్న పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

లాల్ బహదూర్ శాస్త్రికి నివాళి

దుబ్బాకలో నివాళులర్పిస్తున్న యువజన నాయకులు

దుబ్బాక, అక్టోబర్ 2 : దుబ్బాకలో గంగ పుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమల వేసి, నివాళులర్పించారు. నాయకుడు పెంటం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ భవనం ప్రారంభం

సిద్దిపేట కమాన్, అక్టోబర్ 2 : సిద్దిపేటలో యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నూతన భవనాన్ని బుధవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, సీఈవో మణిమేకలై వర్చువల్‌గా ముంబై కార్యాలయం నుంచి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కరరావు, సిద్దిపేట రీజినల్ మేనేజర్ వికాస్ హాజరయ్యారు. జ్యూటు బ్యాగుల తయారీ, మగ్గం వర్క్స్, టైలరింగ్, బ్యూటీపార్లర్, సెల్‌ఫోన్ సర్వీసింగ్, కంప్యూటర్ ట్యాలీ, సీసీ టీవీ రిపేర్, కంప్యూటర్, హార్డ్ వేర్ వంటి కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు . శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు చూపించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి బ్యాంకు రుణ సదుపాయాలు కల్పిస్తామన్నారు.

సిద్దిపేట : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న టీఎన్‌జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్,విక్రంరెడ్డి

జగదేవపూర్: గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న పీఆర్టీయూ సంఘం నేతలు



బెజ్జంకిలో గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



వర్గల్ : తున్కిఖాల్సలో పాల్గొన్న ఎంపీడీవో, అధికారులు

మిరుదొడ్డి: మోతెలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

చేర్యాలలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహాత్ముడికి నివాళి

మహాత్ముడి జయంతి సందర్భంగా బుధవారం సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఘనంగా నివాళులర్పించారు. పలువురు ప్రజా ప్రతినిధులు గాంధీచిత్రపటాలకు, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. స్వతంత్ర్య పోరాటంలో దేశాన్ని ఒక తాటిపైకి తీసుకొచ్చి శాంతియుతంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడని కొనియాడారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, అక్టోబర్ 2



గజ్వేల్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, గజ్వేల్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి

హుస్నాబాద్‌టౌన్: గాంధీవిగ్రహానికి పూలమాలలువేస్తున్న చైర్‌పర్సన్ రజితావెంకన్న



హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

కుకునూరుపల్లి లో నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

కొమురవెల్లిలో మహాత్మగాంధీకి నివాళులర్పిస్తున్న నాయకులు

ధూళిమిట్టలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ మధుసూదన్

దుబ్బాక పట్టణంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితారెడ్డి

ఆర్థిక సాయం అందజేత

మిరుదొడ్డి, అక్టోబర్ 2 : మండల కేంద్రమైన మిరుదొడ్డిలో ఇటీవల ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి మృతులు ర్యాకం రాజయ్య, బీఆర్ఎస్ కార్యకర్త చెన్నై లచ్చయ్య తల్లి చెన్నై బాల్‌రాజవ్వ, గొట్టం కనుకయ్య కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మృతు ల ఒక్కొక్క కుటుంబానికి రూ.5 వేలు చొప్పున మొత్తం రూ.15 వేలతో పాటు బియ్యం అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, నాయకులు దార మల్లయ్య, కాస కిష్టయ్య, గొట్టం బైరయ్య, సత్తయ్య, సాయికుమార్, రాజు, ఎల్లయ్య, రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, అక్టోబర్ 2 : గజ్వేల్ పట్టణంలోని పదో వార్డులో నివాసం ఉంటున్న డీకొండ శ్రీనివాస్ రెండేండ్ల కింద గుండెపోటుతో మృతి చెందాడు. భార్య వాణి క్యాన్సర్‌తో బాధపడుతూ మృతి చెందింది. శ్రీనివాస్ మిత్రులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. అంతక్రియల కోసం రూ. 28 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. శ్రీనివాస్, పిట్ల ఆంజనేయులు, గుర్రం శ్రీకాంత్, శ్రీనివాస్, పెద్దూరి శ్రీను, యాట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుడికి

చేర్యాల, అక్టోబర్ 2 : మండలంలోని శభాష్‌గూడెం గ్రామానికి చెందిన సీతకిష్టయ్య (55) చేనేత కార్మికుడు అనార్యోగంతో మంగళవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో బుధవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు ఎన్. కనకయ్య, రమేశ్, బాలు, దాసరి కనకయ్య, కొమురయ్య, సంపత్, సురేశ్, రాజు తదితరులు ఉన్నారు.

తొగుటలో..

తొగుట అక్టోబర్ 2 : అనారోగ్యంతో మృతిచెందిన మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన ఎంగలి భూదయ్య కుటుంబానికి అండగా ఉంటామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్వీఎం దవాఖానలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. వెంకట్రావుపేటలో ఆయన మృతదేహానికి నివాళులర్పించి, రూ.3 వేల ఆర్థికసాయం అందించారు. నాయకులు బండారు స్వామిగౌడ, పిట్ల వెంకటయ్య, చెజ్జనమైన శ్రీనివాస్, ఎర్రోళ్ల చంద్రం, ఎంగలి రాములు, పాత్కుల బాలేశ్, పిట్ల వెంటేశ్, ఆంజనేయులు, సూతారి రాంబాబు, శంకర్,స్వామి, షాదుల్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఆకునూరు విద్యార్థులు

చేర్యాల, అక్టోబర్ 2 : ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన యోగాసనం స్పోర్ట్స్ జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపించి మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రిథమిక్ యోగా పేర్ సబ్ జూనియర్స్ విభాగంలో ఎం.సాత్విక, పి.అవంతిక, ట్రెడిషనల్ యోగాసబ్ జూనియర్స్ విభాగంలో సీహెచ్. భార్గవి, జి.సంజన, ఆర్టిస్టిక్ యోగా జూనియర్స్ విభాగంలో వి.శిరీష, అర్టిస్టిక్ యోగా సింగిల్స్ సబ్ జూనియర్స్ విభాగంలో టి.దివ్యశ్రీ రాష్ట్ర స్థాయి యోగాసనం పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 3,4 తేదీల్లో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే పోటీల్లో ఆరుగురు విద్యార్థులు పాల్గొనేందుకు వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్ర పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తుతున్న విద్యార్థులను హెచ్ఎం ఐలయ్య, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సైదా, పీఈటీ కవిత అభినందించారు.

గుడుంబా పట్టివేత

బెజ్జంకి, అక్టోబర్ 2 : మండలంలోని తోటపల్లి శివారులోని ఓ ఫౌల్ట్రీ ఫాంలో గన్నేరువరం మండలంలోని గునుకులకొండాపూర్ గ్రామానికి చెందిన నారాయణ వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. బుధవారం పొలాల్లో గుడుంబా తయారీ చేసి చల్మెడఫీడ్స్ కూలీలకు విక్రయిస్తుండగా 14 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు. మండలంలో గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మంత్రి 'కొండా' క్షమాపణ చెప్పాలి

హుస్నాబాద్, అక్టోబర్ 2 : వ్యక్తిగత విమర్శలకు దిగడంతోపాటు ఇతరులపై అకారణంగా దూషణలకు దిగడం కాంగ్రెస్ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని, ఇటువంటి వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మంత్రులకే చెల్లుతుందని విమర్శించారు. వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కవి సమ్మేళనంలో ఉపాధ్యాయురాలికి బహుమతి

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 2 : హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు చిక్కడిపల్లి కళాభారతిలో బుధవారం సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం, కొలకలూరి ఇనాక్ సాహిత్యంపై కవి సమ్మేళనం, లిటరరీ క్వెస్ట్ సాహిత్య క్విజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండలంలోని మర్పడగ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమారాణి తన గ్రూప్ సభ్యులతో పాల్గొని ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. విమలాసాహితీ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జల్లి విద్యాధరరావు, బిక్కి కృష్ణ, రాధకుసుమ తదితరులు పాల్గొన్నారు.